వేములవాడ రూరల్: మర్రిపల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆయన కూతురు నిహారిక, నాయకులు

రుద్రంగి: సాయికుమార్‌ను గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు

కోనరావుపేట: వేములవాడలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో మాజీ సర్పంచులు, నాయకులు

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



రుద్రంగి: చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఆయన కూతురు నిహారిక, నాయకులు

- కారు గుర్తుకే ఓటేద్దాం.. సంక్షేమాన్ని కొనసాగిద్దాం
- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారిక
- వేములవాడ రూరల్, రుద్రంగి మండలాల్లో విస్తృత ప్రచారం
- మహిళలకు బొట్టుపెట్టి ఓట్ల అభ్యర్థన
- పలు గ్రామాల్లో పార్టీ శ్రేణుల ప్రచారం

వేములవాడరూరల్, నవంబర్16: బీఆర్ఎస్ హయాంలో గత తొమ్మిదిన్నర ఏండ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఈ ప్రగతిని కొనసాగించాలంటే మరోసారి కారు గుర్తుకే ఓటేయాలని వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారిక కోరారు. గురువారం ఆమె చల్మెడకు మద్దతుగా వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిపల్లిలో మహిళలకు బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్థించి, మాట్లాడారు. మా నాన్న చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తాడని తెలిపారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని, పుట్టిన గడ్డకు సేవచేయాలనే ఆశయంతో మా నాన్న మీ ముందుకు వచ్చాడని, మీరంతా కారు గుర్తుకే ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు నాగయ్యపల్లి, వట్టెంల, రుద్రవరం, చీర్లవంచ, సంకెపల్లి, అనుపురం, హన్మాజీపేట తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ సర్పంచ్ కట్కం మల్లేశం, ఉపసర్పంచ్ బాలకృష్ణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, రుద్రవరం సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, మండలాధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, నాయకులు యామ తిరుపతి, శ్రీనివాస్, కనకయ్య, రాజు, జింకె మధు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

రుద్రంగి, నవంబర్ 16: సీఎం కేసీఆర్ హయంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారిక పేర్కొన్నారు. గురువారం ఆమె మండల కేంద్రంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవచేసేందుకు వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

సుద్దాలలో నేరెళ్ల జ్యోతి ప్రచారం

కోనరావుపేట, నవంబర్ 16: సుద్దాల గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మాజీ మావోయిస్టు, బీఆర్ఎస్ నాయకురాలు నేరెళ్ల జ్యోతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'చల్మెడ'కు జైకొట్టిన మాజీ సర్పంచులు

కోనరావుపేట, నవంబర్ 16: వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులంతా జైకొట్టారు. కారు.. సారు.. సర్కారుకే మా మద్దతని వారంతా ఏకతాటిపై వచ్చి చల్మెడ లక్ష్మీనరసింహారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఎన్నికల్లో ఊరురా ప్రచారం చేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెల్పిచెప్పారు. ఇక్కడ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్, సర్పంచులు కచ్చకాయల మంజుల, తాటకర్ల సుమలత, గోవర్ధన్, నర్సయ్య, నామ రామారావు, నాయకులు పన్నాల లక్ష్మారెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి సాయికుమార్

రుద్రంగి, నవంబర్ 16: మండల కేంద్రానికి చెందిన బీజేపీ, ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు మండలోజి సాయికుమార్ గురువారం జడ్పీటీసీ గట్ల మీనయ్య ఆధ్వర్యంలో వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు చల్మెడ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేశ్, బం డారి నర్సయ్య, బాబా, కాదాసు లక్ష్మణ్, మరిగడ్డ సతీశ్, కొడగంటి శ్యామ్, మరిగడ్డ నరేశ్, లింగంపెల్లి నర్సయ్య, కుమార్ పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: వట్టెంలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడకు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోనరావుపేట: సుద్దాల గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నేరెళ్ల జ్యోతి

సొంతగూటికి ఉప సర్పంచ్

- కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



ఫాజుల్‌నగర్ గ్రామ ఉపసర్పంచ్ వెంకటేశ్‌కు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

వేములవాడ రూరల్, నవంబర్ 16: వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్ ఉప సర్పంచ్ వెంకటేశ్, పొన్నం అశోక్ తిరిగి సొంతగూటికి (బీఆర్ఎస్‌లోకి) చేరారు. ఈ క్రమంలో గురువారం వారికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవలే వెంకటేశ్, అశోక్ బీజేపీలో చేరగా, తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు విజయానికి కృషి చేస్తానని వారు తెలిపారు. ఇక్కడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, తదితరులు ఉన్నారు.

ఐదు కిలోల కణితి తొలగింపు

వేములవాడ, నవంబర్16: రుద్రంగి మండలం మనాలకు చెందిన డీ రాధ కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతుండగా గురువారం కుటుంబ సభ్యులు పట్టణంలోని నందిని దవాఖానకు తీసుకువచ్చారు. వైద్యులు కడుపులో కంతి ఉన్నట్లు గుర్తించారు. డాక్టర్ హారిక ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేసి ఐదు కిలోల కణితిని తొలగించగా, ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నది.

మాజీ ఎంపీపీని పరామర్శించిన చల్మెడ

కోనరావుపేట, నవంబర్ 16: నాగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మ్యాకల రజిని ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడింది. ఈ క్రమంలో గురువారం ఆమెను కరీంనగర్‌లో బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరుతోపాటు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

మాజీ ఎంపీపీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడలో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు, సాంస్కృతిక సారథి బృందం సభ్యులు

ఓటు హక్కు వినియోగించుకోవాలి

వేములవాడ, నవంబర్ 16: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, సాంస్కృత సారథి బృందం సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య మాట్లాడుతూ, ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతి పౌరుడికి అన్ని వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగులకు ఉచిత రవాణా, గర్భిణులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ కళాకారుల టీం ఇన్‌చార్జి పొత్తురు రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో పూజలు

వేములవాడ టౌన్, నవంబర్16: వేములవాడ రాజన్నను సిరిసిల్ల, జుక్కల్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వ్యయపరిశీలకుడు, ఐఆర్ఎస్ అధికారి ప్రశివమూర్తి గురువారం దర్శించుకున్నారు. రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.